కథ

# తోబుట్టువు

సూపర్ మార్కెట్‌లో షాపింగ్ చేస్తున్న నేను ''అక్కా!'' అన్న పిలుపు విని వెనుతిరిగి చూశాను. ఆశ్చర్యంతో నా నోట మాట రాలేదు. ప్రియ నవ్వుతూ నిలబడి వుంది.

''ఏంటక్కా అలా చూస్తున్నావు? నేను ప్రియని. మరచిపోయావా'' అంది ప్రియ.

నా చేతిలోని పాకెట్స్‌ను పక్కన పడేసి దాని భుజాలు పట్టుకుని ''సొంత చెల్లెల్ని ఏ అక్క అయినా మరచిపోతుందటే ఎన్నాళ్ళు... ఎన్నాళ్ళు అయిందే నిన్ను చూసి! ఎలా వున్నావు ప్రియా?'' అన్నాను.

''నేను బాగానే వున్నానక్కా నువ్వెలా వున్నావు? బావా, అమ్మా నాన్నగారెలా వున్నారు?''

''అందరూ బాగానే వున్నారు. ఇంతకీ మీవారు ఏం చేస్తున్నారు? నిన్ను బాగా చూసుకుంటున్నారా?''

''ఓ ప్రయివేటు కంపెనీలో జాబ్ చేస్తున్నారక్కా. ఉన్నతమైన వ్యక్తిత్వం ఆయనది. నన్ను పువ్వుల్లో పెట్టి చూసుకుంటున్నారనుకో'' మెరుస్తున్న కళ్లతో చెప్పింది ప్రియ.

''పోనీలే నువ్వు సంతోషంగా వున్నావు. నాకంతే చాలు.'' మనస్ఫూర్తిగా అన్నాను.

''అక్కా మా ఇల్లు ఇక్కడికి దగ్గరే. వెళ్దాం పద'' ఉత్సాహంగా అంది ప్రియ.

''ఇప్పుడా? మరెప్పుడైనా వస్తాన్లే.''

''లేదు పదక్కా'' అంటూ అది నా చేయి అంది పుచ్చుకోవడంతో ఇక వెళ్ళక తప్పలేదు.

నేనూ, ప్రియా అక్కా చెల్లెళ్ళం. మా అమ్మా నాన్నాలకు మేమిద్దరమే సంతానం. మా ఇద్దరిని అమ్మా నాన్నా అల్లారుముద్దుగా పెంచారు. మేమిద్దరం కూడా ఎంతో ప్రేమగా ఆప్యాయంగా వుండే వాళ్ళం.

నా పెళ్లి జరిగిన కొన్నాళ్ళకు నాన్నగారు ప్రియ కోసం సంబంధాలు వెతకడం ప్రారంభించారు. ఒక మంచి సంబంధం వచ్చిందని పెళ్లిచూపులకు ఏర్పాటు చేస్తుంటే అప్పుడు ప్రియ పిడుగులాంటి వార్త చెప్పింది.

తమ కాలేజీలో ఓ అబ్బాయిని ప్రేమించిందంట. పెళ్ళంటూ చేసుకుంటే అతన్నే చేసుకుంటానని, ఈ పెళ్లిచూపులకు ఒప్పుకోనంది.

నాన్నగారు కోప్పడ్డారు. భయపెట్టారు. బ్రతిమాలారు. అయినా అది దాని పట్టు వీడలేదు. చావనైనా ఛస్తాను కానీ అతన్ని తప్ప మరొకతన్ని చేసుకోలేనని తెగేసి చెప్పింది.

ఈ తతంగమంతా జరిగే లోపలే పెళ్లి వారు వచ్చేశారు. వాళ్ళముందే ప్రియ ధైర్యంగా చెప్పింది.

ఈ పెళ్ళిచూపులు తనకిష్టం లేదనీ పెళ్లి అంతకన్నా ఇష్టం లేదని. దాంతో వాళ్ళు నాన్నగారికి చివాట్లు పెట్టి వెళ్లిపోయారు.

నాన్నగారికి కోపం కట్టలు తెంచుకుంది. ప్రియ మీద చేయి చేసుకున్నారు.

అది నాన్నగారి కాళ్ళు పట్టుకొని బ్రతిమాలింది. అతన్తో తన పెళ్లి జరిపించమని ప్రాధేయపడింది. కానీ నాన్నగారు ఒప్పుకోలేదు.

''ఇప్పటికే నా పరువుపోయింది. మన కులం కాని వాడ్ని నీకిచ్చి పెళ్లి చేసి వున్న కొద్దిపాటి పరువును కూడా నేను పోగొట్టుకోలేను'' అన్నారు.

దాంతో అది ఇంట్లో నుంచి వెళ్లిపోయి ఆ అబ్బాయిని పెళ్ళాడింది.

ఇక అక్కడి నుంచి మా కుటుంబానికి అది శత్రువైపోయింది. నాన్నగారైతే తన దృష్టిలో తన చిన్నకూతురు చచ్చిపోయిందన్నారు.

నేను మాత్రం నా తోబుట్టువును మరువలేకపోయాను. అది నా తొలి స్నేహితురాలు. దాన్ని నేనెలా మరువగలనూ? నాకు పూర్తి విరుద్ధం మా ఆయన.

ఆయన డబ్బు మనిషి. ఏదో విధంగా ప్రియ నాన్నగారికి శత్రువైపోతే నాన్నగారు తన తదనంతరం ఆస్తి మొత్తం ఆయన పేరు మీద రాసేస్తారని ఆయన ఆశ. అందుకే వీలు చిక్కినప్పుడల్లా ప్రియ గురించి విషం కక్కుతూ నాన్నగారిని రెచ్చగొడుతుంటారు.

దాని మాటను నాన్నగారు వినలేదు. అది కూడా తొందరపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఇద్దరిదీ తప్పే. అదేదో విషయం కొంచెం చల్లబడ్డాక ఆలోచించి నిర్ణయం తీసుకుని వుంటే సరిపోయేది.

నాకు ప్రియను చూడాలని మనసు లాగేస్తున్నా ఆయన ఒప్పుకోరన్న భయంతో వూరుకున్నాను. ఇప్పుడు ప్రియే స్వయంగా కనబడేసరికి చాలా ఆనందంగా వుంది.

''అక్కా ఇదే మా ఇల్లు'' అని ప్రియ చెప్పడంతో ఆలోచనల నుంచి తేరుకున్నాను నేను.

''ఎవరమ్మా? అరే! మీ అక్కా కదూ!'' అంటూ ఎదురొచ్చి ప్రశ్నించింది ఓ పెద్దావిడ.

''ఎలా కనిబెట్టారత్తయ్యా?'' ఆశ్చర్యంగా అడిగింది ప్రియ.

''పోలికలు చూస్తే తెలీడంలా రావా? కూర్చో. నీ చెల్లెలు ఎప్పుడూ నిన్నే తల్చుకుంటూ వుంటుంది''

నేను ఆ ఇంటిని పరిశీలనగా చూస్తూ సోఫాలో కూర్చున్నాను. అది చాలా చిన్నిల్లే అయినా చక్కగా వుంది. ప్రియ వెళ్ళి కాఫీ తీసుకొచ్చింది.

అప్పటివరకూ ఆమె ప్రియను పొగుడుతూనే వుంది. మా అమ్మానాన్నల గురించి ఒక్క విమర్శ కూడా చేయలేదు. అదే ఆమెలో నాకు నచ్చిన విషయం.

కాఫీ తాగి నేను బయలుదేరబోతుంటే- ''ఉండు భోజనం చేసి వెళ్దువు- ఈలోపల ఆయన కూడా వచ్చేస్తారు'' అంది ప్రియ.

''లేదమ్మా మీ బావగారు వచ్చేసుంటారు. ఇప్పుడు ఇల్లు తెలిసిందిగా మరెప్పుడైనా వస్తుంటానులే'' అన్నాను.

''నువ్వయినా నన్ను మరచిపోవద్దక్కా. అప్పుడప్పుడు వస్తుండు'' చెమ్మగిల్లిన కళ్ళతో చెప్పింది ప్రియ.

★ ★ ★

నేను ఇంటికి వచ్చేటప్పటికి ఆయన ఆఫీసు నుంచి వచ్చేశారు.

''ఎక్కడికి వెళ్ళావు యింతసేపు?''

''షాపింగ్‌కని వెళితే మన ప్రియ కనిపించిందండి'' ఉత్సాహంగా అన్నాను.

కనుబొమలు ముడి వేస్తూ ''కనిపిస్తే?'' అడిగారాయన. ఆయన ముఖంలో కనిపిస్తున్న కోపం చూసి భయమేసి ''తనే పలకరిస్తేను..'' అన్నాను.

''దానికి సిగ్గు లేదు. దాంతో మాట్లాడడానికి నీకు కూడా సిగ్గులేకుండా పోయిందా?''

ఆ మాటతో నాకు కూడా కోపం వచ్చేసింది. ''అంత కానిపని అదేం చేసింది?'' అడిగాను.


''అంటే నీ ఉద్దేశంలో లేచిపోవడం మంచి పనంటావా?'' వ్యంగ్యంగా అడిగారాయన.

''అది లేచిపోలేదు... '' రోషంతో నా గొంతు ఒణికింది. అంతకు మించి నా నోరు పెగల్లేదు.

''సరేలే పండగకు పిలిచేందుకు రేపు మీ అమ్మా, నాన్న వస్తున్నారని యిందాకే ఫోను చేశారు. వాళ్ళు రానీ నీ విషయం చెబుతాను

అంటూ విసురుగా బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయారాయన.

★ ★ ★



అమ్మా నాన్నా వచ్చినా నాలో ఏలాంటి ఆనందమూ, ఉత్సాహమూ కలగదు. వాళ్ళతో ముభావంగానే వున్నాను. రాత్రి భోజనాలప్పుడు అమ్మ అడిగింది.

''ఏంటే అలా వున్నావ్ ' వంట్లో బాగా లేదా?''

''లేదమ్మా మనసు బాగాలేదు'' అన్నాను.

''ఎలా బాగుంటుంది? ఆ[త్మీయ]మైన వాళ్ళందరినీ కలిసి వారి బాధలను విని వా[ళ్ళ]ను ఓదార్చి వస్తోందిగా'' అన్నారాయన.

''ఏంటయ్యా అది కాస్త అర్థమయ్యేటట్టు చెప్పు'' అడిగారు నాన్నగారు.

''నిన్న మీ పెద్దకూతురు [ఐశ్వ]ర్యాదేవిగారు మీ చిన్నకూతురు సుప్రియగారిని కలిసి ఆమె బాగోగులు అడిగి వచ్చారు. ఎందుకు మాట్లాడావంటే నా మీద యింతెత్తున లేచారు. ఇదిగో అప్పటి నుంచి ఇలా వున్నారు''

''నాకు చిన్నకూతురు ఎక్కడిదయ్యా? మీ ఆవిడ ఒక్కతే కదా నా కూతురు'' తాపీగా అన్నారు నాన్నగారు.

చివ్వున తలెత్తి నాన్నగారి వైపు చూశాను. ''అంటే ప్రియ మీ కూతురు కాదా నాన్నా?'' ఆవేశంగా అడిగాను.

''అది ఒకప్పటి మాటమ్మా. ఎప్పుడైతే అది నా మాటను కాదని ఇంట్లో నుంచి వెళ్ళిపోయిందో అప్పుడే అది నా దృష్టిలో చచ్చిపోయింది.''

''మీరు తెంపుకోవాలన్నా తెగిపోయేది కాదు నాన్న రక్తసంబంధం. అయినా ప్రతి తల్లిదండ్రులూ కోరుకునేది తమ పిల్లల సుఖసంతోషాలనే కదా నాన్నా. మన ప్రియ తను కోరుకున్న వాడితో ఎంతో ఆనందంగా వుంది. అది తొందరపడి మీ మనసును బాధ పెట్టింది. కానీ అది చిన్న పిల్ల, మీరు పెద్ద మనసుతో దాన్ని క్షమిస్తే అది ఎంతో పొంగిపోతుంది''


''కొన్ని తప్పుల్ని మాత్రమే క్షమించగలం. ఎలాంటి తప్పునైనా క్షమించాల్సింది ఆ దేవుడు. నేను దేవుడంత గొప్ప వాడ్ని కాను, కాలేను.''


''ఎంతకాదన్నా అది మీ కన్నబిడ్డ నాన్నా. తమ పిల్లలను తల్లిదండ్రులే కాదంటే వారికి దిక్కు ఎవరు నాన్నా?''

''తల్లిదండ్రుల పరువూ మర్యాదల గురించి పట్టించుకోని పిల్లలను కన్నబిడ్డలని ఎలా అంటాము? నమ్మకద్రోహులు అంటాము. నేను చూసిన సంబంధాన్ని నువ్వు చేసుకున్నావు. నువ్వు ఆనందంగా లేవూ? మీకంటే మీ సుఖసంతోషాల తపన మాకెక్కువమ్మా. నువ్వు ఎన్నయినా చెప్పు నాకున్నది నువ్వు ఒక్కదానివే కూతురు. కొడుకైనా, అల్లుడైనా, ఉత్తముడైన నీ భర్త ఉత్తమ్'' ఆయన వైపు ప్రశంసాపూర్వకంగా చూస్తూ చెప్పారు నాన్నగారు.

ఆ మాటతో నాకు చిర్రెత్తుకొచ్చింది. ''మూడు లక్షల కట్నాన్ని మీ దగ్గర నుంచి ముక్కుపిండి వసూలు చేసిన ఈయన మీ దృష్టిలో ఉత్తముడైతే మీ నుంచి ఒక్క పైసా ఆశించని ప్రియ భర్త సర్వోత్తముడు నాన్నా'' కోపంగా అన్నాను.

యం.డి.యస్దాన్




ఆ మాటతో ఆయన మ ఖం కందగడ్డలా మారిపోయి నా వైపు వురిమి చ శారు.

''సరేలేమ్మా! అవన్నీ ఇ ుడెందుకు కానీ మేమిక్కడకు వచ్చింది మీ ఇద్ద ి పండక్కు పిలిచేందుకు కానీ తగువులాడేందు ు కాదు. నువ్వు కూడా అనవసరమైన వ్యక్తుల గ ురించి వాదులాడి టైమ్ వేస్ట్ చేసుకోకు. మీరి రూ పండక్కు ఇంటికి రండి. హాయిగా సెలబ్రే ్ చేసుకుందాం'' అంటూ చేయి కడిగేందుకు నా ్గారు లేచారు.

''అయితే నా నిర్ణయమూ వినండి నాన్నా. మీరు కనుక ఈసారి పండక్కి ప్రియనూ దాని భర్తనూ పిలవకుంటే నేనూ మీ గడప తొక్కను. మీ పెద్దకూతురు కూడా చచ్చిప ుయిందనుకోండి. పేగుబంధాన్ని తెంచుకునే గు డెనిబ్బరం మీకె లాగూ అలవాటేగా'' చెమ్మగిల్లి కళ్ళతో చెప్పిన తేరుకోకముందే అంది.

''నా కడుపున పుట్టి నాకన్నా ఎదిగిపోయా వమ్మా! నీలాంటి కూతుర్ని కన్నందుకు నేను గర్వ పడుతున్నాను తల్లీ! ప్రియకి దూరమై ఈ తల్లి మనసు ఎంతో తల్లడిల్లుతోంది. అయినా మీ నాన్న గారి ముందు నేను నిస్సహాయురాల్ని. అందుకే ఆయన నిర్ణయాన్ని కాదని ప్రియతో కలవలేకపోయాను. అయితే నువ్వు రాత్రి ఆయన్తో నీ మనసులోని భావాలను అంత స్పష్టంగా చెప్పడంతో నేను కూడా ధైర్యం చేసి ఆయన్ను నిలదీసాను.''

''నాన్నగారు ఏమన్నారమ్మా?'' ఆత్రుతతో అడిగాను.

''మౌనముద్రలో ఉన్నారు. అయితే ఒక్కటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. ఆయన్లో అంతర్మథనం మొదలైంది.''

★ ★ ★

నాన్నగారు కారెక్కే ముందు నా వద్దకు వచ్చి -

''పండక్కి వారం ముందే నువ్వూ అల్లుడూ మా ఇంటికి వచ్చేయండమ్మా'' అన్నారు.

''.....''

''ఏంటే మాట్లాడవు? మరి ప్రియను పిలవాలంటే మాకు దాని ఇల్లు తెలీదుగా నువ్వొస్తే అందరం వెళ్లి పిలుద్దాం'' నవ్వుతూ అంటున్న నాన్నగారివైపు ఆశ్చర్యంగా చూశాను.

నాన్నగారు ఆప్యాయంగా నా తల నిమిరి ''మీరిద్దరూ నా రెండు కళ్లమ్మా! పౌరుషంతో మూసుకుపోయిన నా కళ్ళు నీ మాటలతో తెరుచుకున్నాయి. నువ్వన్నట్టు పిల్లల తప్పులను తల్లిదండ్రులు కాకుంటే మరెవ్వరు క్షమిస్తారు చెప్పు'' అంటున్న నాన్నగారి పాదాల మీద ఆనందంగా పడ్డాను నేను.

*

## టీవీ తెరపై రోజా

**సినిమాలు తగ్గడంతో రోజా దృష్టి టీవీపైకి మళ్లించింది. ఇప్పుడామె విజయ్ టీవీలో ఓ తమిళ సీరియల్‌లో ముఖ్యపాత్ర పోషిస్తోంది. 'ఇప్పుడు సినిమా రంగం అంతా కొత్తవాళ్ల చేతుల్లో వుంది. ినిమాల్లో అయితే రాజకీయ సెటైర్‌లు, హింసలు, క్రైమ్, లవ్‌లు... ఇవేగా వుండేవి. ీవీ అయితే ప్రజలకు ఉపయోగపడే మీడియా- అంటోంది రోజా.**

-శ్వేత



నావైపు నాన్నగారు విస్మయంగా చూస్తుండిపోయారు.

★ ★ ★

మరుసటిరోజు అమ్మానా బయలుదేరే ముందు నేను టిఫిన్ రె చేస్తుంటే అమ్మ కిచెన్లోకి వచ్చింది.

''అయిపోయిందమ్మా అయిదు నిముషాల్లో టిఫిన్ రెడీ అయిపో తుంది'' అన్నాను.

అమ్మ వచ్చి ఆప్యాయంగా న నుదుటి మీద చుంబించింది. నేను ఆశ్చర ం నుంచి